కథ

# మానవత్వం

– జి.వి.కామేశ్వరశర్మ

**అరచేతుల్ని కళ్ళకద్దుకుని ఎదురుగా వున్న కిటికీలో నుంచి నిద్రకళ్ళతో బయటకు చూసిన నాకు మహాశ్చర్యం వేసింది.**

నా ఆశ్చర్యానికి కారణం వుంది. ఎదురుగా వున్న చెట్టు క్రింద రాత్రికి రాత్రి వెలిసిన ఓ గుడారం. ఈత చావలతో, చిరిగిపోయిన టార్పాలిన్ ముక్కల్తో, గోనుసంచుల్తో అలంకరించబడిన గుడారం. ఆ గుడారం లాంటి గుడిసె నాలుగు ప్రాణుల్కి రక్షణ కల్పించటం నిజంగానే ఆశ్చర్యకరమైన విషయం !

ఆరోజు ఆదివారం కావటం చేత నెమ్మదిగా గుడిసె కేసి చూస్తూ వున్నాను. ఆ చెట్టు కొమ్మకు ఓ చీర ఊయల వేలాడుతోంది. అందులో ఓ పసిబిడ్డ ఉన్నట్టుంది. గుడిసె ముందు ఓ మగవాడు పెరిగిన గడ్డంతో రాయి పైన కూచుని వున్నాడు. ఓ ఆడమనిషి చెట్టు పక్కగా మూడు రాళ్ళు పెట్టి పొయ్యి చేసింది. ఓ పదిహేడేళ్ళ పాప రెండు సిల్వర్ గిన్నెల్తో నీళ్ళకని వెళ్తోంది. గుడిసె దగ్గరగా వుండడం చేత అక్కడ జరుగుతున్నవి, అక్కడున్న వస్తువులు సైతం నాకంట పడుతున్నాయి.

ఐదు గదులున్న ఈ యింట్లో నా అర్ధాంగి ఇంకా అసౌకర్యాన్ని అసంతృప్తిని వ్యక్తం చేస్తుంటుంది. మరి ఈ గుడిసెలో ఎలా జీవిస్తారు వీళ్ళు అనుకున్నాను. ఇంతలో ఊయల్లోని మా పాప కేర్ కేర్ మంది. మా ఆవిడ టిఫిన్ ప్రయత్నంలో వున్నట్టుంది. ఏవో చప్పుళ్ళు వినిపిస్తున్నాయి.

నేను లేచి ఊయల్లోని పాపనందుకున్నాను. ఏడ్పు తగ్గినాక మెల్లగా నేలపైన విడిచాను. పాకుతూ మళ్ళీ నాదగ్గరికే వచ్చి వచ్చీరాని మాటలతో ఏవో శబ్దాలు చేస్తోంది. మళ్ళీ ఎత్తుకుని వాళ్ళమ్మ కిచ్చి బాత్రూం వైపు నడిచాను.

స్నానం చేస్తూ ఆలోచిస్తున్నాను. ఆ గుడిసెలోని వాళ్ళు ఎక్కడ స్నానం చేస్తారు. ఏం సోపు వాడతారు అని మళ్ళీ అనుకున్నాను, సోపు కొనే స్తోమత ఎక్కడుంటుంది వాళ్ళకు. అయినా వాళ్ళు రోజూ స్నానం చేస్తారా అని.

స్నానం చేసి గదిలో కొచ్చి బట్టలు మార్చుకొని మళ్ళీ గుడిసె వైపు చూశాను. ఆడమనిషి పొయ్యిమీద గిన్నె పెట్టి పిండి పోసి కెలుకుతోంది. మగవాడు టీ కాబోలు తాగుతూ పాకుతూ వస్తున్న ఉన్న పిల్లవాడికి ఆ 'టీ' నోటి కందిస్తున్నాడు.

పిల్లవాడి ఒంటి మీద చొక్కాలేదు. నల్లగా, బక్కగా వున్నాడు. ఈ కలికాలంలో ధరలు ఆకాశం అంటుతున్న ఈ రోజుల్లో వేల సంపాదనే ఏ మూలకూ సరిపోవడం లేదు. మరి వీడి సంపాదన ఎంత. దాంతో భార్యకు, పిల్లలకు ఏం పెట్టగలడు అనుకున్నాను.

'టీ' తాగాక ఆ మగవాడు బెలూన్లను వూది ఒక కర్రకు కడుతున్నాడు. ఓహో వాడు అవి అమ్ముతాడు కాబోలనుకున్నాను. అర్ధరూపాయి, రూపాయి డబ్బుల్ని పోగుచేసుకుంటాడేమో అనిపించింది.

తారణనామ ఉగాది సందర్భంగా రంజని నిర్వహించిన
రాయప్రోలు రామకృష్ణయ్య స్మారక కథల పోటీలో తృతీయ బహుమతి పొందిన కథ

ఇంతలో "అయిందా! ప్రకృతి దర్శనం. ఇంక టిఫిన్ చేద్దురుగాని రండి" అంటూ కేకేసింది మా ఆవిడ. ఆలోచనల్ని ప్రక్కకు పెట్టి వంటింట్లోకి వెళ్ళాను.

నేను లేవగానే చెట్టు చేమల్ని, కొండల్ని, ఇంటి చుట్టూ ఒక్కసారి చూస్తుంటానని మా ఆవిడ వ్యంగ్యంగా 'ప్రకృతి దర్శనం' అని అంటుంటుంది.

తనను తీసుకొచ్చి ఊరికి దూరంగా ఈ అడవిలో పడేశానని మా ఆవిడకి కోపం. ఏమైనా ఈ ప్రశాంతమైన వాతావరణంలో వుండడం నాకు ఇష్టం. అందుకే ఊరికి దూరంగా ఇల్లు కట్టాను.

పాపం గుడిసెలోని పిల్లాడికి పాలు పోయడానికి కూడా డబ్బులుండవేమో. అందుకే టీనీళ్ళు, ఏది దొరికితే అది ఇస్తున్నారు అని టిఫెన్ చేస్తూ ఆలోచిస్తున్నాను.

అయినా డబ్బు లేకపోవడం నిజంగా పాపమా ? అందరికి చావు, పుట్టుకలను సమానంగా ఇచ్చిన ఆ దేవుడు బ్రతుకు తెరువులో ఎన్ని తేడాలు చూపిస్తున్నాడో. ఎంతో చిత్రంగా వున్నది. అయినా మనిషి తన సౌకర్యానికి తయారు చేసుకున్న డబ్బు ఈ రోజు మనిషి పైన తన పెత్తనం చెలాయిస్తోంది. తనకు మనిషిని బానిస చేసుకుంది. మనిషికి ప్రేమ అభిమానాల కన్న డబ్బుతోనే సమస్త సౌఖ్యాలు వచ్చేట్లుగా లోకం తీరును మార్చేసింది అని అనుకొన్నాను.

ఈరోజు నా ఆలోచనలు నాకే చిత్రంగా అనిపిస్తున్నాయి. ఇంట్లోనే కూర్చుంటే మనసు పాడవుతుందని అలా కాస్సేపు ఊర్లోకి వెళ్దామని బయల్దేరాను.

మధ్యాహ్నం ఇల్లు చేరుకున్నాను. భోంచేసి కాస్సేపు నిద్రపోయినాను. సాయంకాలం ఐదు గంటలవుతోంది. నేను లేచేసరికి, మా ఆవిడ ఎవరినో గట్టిగా కేకలేస్తోంది.

"ఎవరే నిన్ను గేటు తీసుకురమ్మన్నారు ? దరిద్రపు మొహమా ! పద బయటకు, ఇంకోసారి ఇటు వచ్చావంటే చూడు, దొంగ మొహాలు ఏదో ఒకటి పట్టుకు పోవటానికి ఇలా కాపేసి వస్తుంటారు" అంటోంది.

మెల్లగా బయటకొచ్చి చూశాను. గుడిసె లోని పాప వాళ్ళ తమ్ముణ్ణెత్తుకుని గేటు దగ్గర నిలబడి వుంది.

మా పాపెమో మా ఆవిడ చంకనుంది.

నన్ను చూడగానే "చూశారా. ఈ పిల్లల్ని గేటు దగ్గిర చూడగానే మన పాప మెట్ల దాకా వచ్చింది. కాస్సేపుంటే ఇక్కడనుంచి పడిపోయేది".

"అదిచూడు ఇంకా ఎలా చూస్తోందో కదలకుండా, ఏయ్ వెళ్ళు" అని ఆ పిల్లను గద్దించింది.

పాపం. పాపను చూసి ఆడుకోవాలనుకుందేమో మన పాపకైనా పిల్లల్ని చూడగానే సంతోషం వేసి వుంటుంది. లేమిలో పుట్టడం ఆ పిల్లల పాపమా ?

అయినా ఈ ఆడవాళ్ళ మనస్సు అర్థం చేసుకోవడం ఎవరికీ సాధ్యపడదు. తన పిల్లలపైన చూపించే ప్రేమ, లాలన అదే వయస్సు గల ఇతరుల పిల్లలపై ఎందుకు చూపరో తెలియదు. అయినా పసిపిల్లలకు ఆర్థిక వ్యత్యాసాలు, బీద, గొప్ప, కులం, మతం ఏవీలేవు. పెద్దవాళ్ళకే ఇవన్నీ. పసితనం నిజంగా మనిషికి ఒక వరం లాంటిది అనిపించింది.

మా ఆవిడ కాస్త డబ్బులో పుట్టి పెరిగింది. ఆలోచనలు కూడా ఖరీదైనవే. నేను పేద కుటుంబం నుంచి వచ్చాను. కాస్త పేదరికం చవిచూసినవాడిని. నా ఆలోచనలు మా ఆవిడకు దరిద్రపు ఆలోచనలు. అందుకే మౌనాన్ని ఆశ్రయించాను.

✦✦✦

పాకుతున్నాడు.

నాకు మెరుపులా ఆలోచనొచ్చింది. వాణ్ణి పైపు దగ్గర పడుకోబెట్టాను.

వాడు ఏడుస్తూనే వున్నాడు. ఆ ఏడుపుకు పైపులో వున్న మా పాప ఏడుపు ఆపి మెల్లమెల్లగా పిల్లాడి వైపుకు రావటం కనిపించింది.

ఆ పిల్లల మధ్య కుల మతాలుకాని, ఆర్థిక వ్యత్యాసాలు కాని ఏమి అడ్డురాలేదు. మెల్లగా పాప బయటకొచ్చింది.

మా ఆవిడ పాప నెత్తుకుని ఒళ్ళంతా తడిమేసింది. ఆనందంతో గుండెల కద్దుకుంది. తనలోని మాతృప్రేమ ముద్దుల రూపంలో పాప శరీరం అంతా అద్దింది.

"నా బంగారు కొండ. దెబ్బలు తగల్లేదు కదా" అంటూ, గీసుకుపోయిన మోకాలు, మోచేతుల్ని అప్యాయంగా తడిమింది.

ఏమనుకుందో లోపలికెళ్ళి ఓ బిస్కెట్ ప్యాకెట్ తెచ్చి ఆ పిల్లాడికిచ్చింది. రోజు రమ్మని ఆ గుడిసె పిల్లతో చెప్పింది "ఇక్కడ ఆడుకొండి" అంది.

లోపలికి వచ్చి "ఈరోజు నుండి మనకు ఇద్దరు పిల్లలు అనుకొని, మన పాపకు ఏమితెస్తే, అది ఆ పిల్లాడికి కూడా తీసుకొనిరండి" అని నాతో అన్నది మా ఆవిడ.

ఆవిడలో వికసించిన మానవత్వానికి నాకెంతో ఆనందమయ్యింది.

వెంటనే ఆ గుడిసె లోని మగవాడిని మా ఇంటికి వాచ్‌మెన్‌గా నియమించి నెలా నెలా కొంత డబ్బు యిస్తున్నాను. ❋

*With Best Compliments from :*

**ANDHRA BANK ఆంధ్రాబ్యాంక్ आन्ध्र बैंक**

(A Govt. of India Undertaking)

H.O. : Dr. Pattabhi Bhavan, Saifabad, Hyderabad - 500 004

Visit us at : www. andhrabank-india.com

**First in Service - Best in Banking**